19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 29 జులై 2025 పేజీలు : 8

# ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్ర

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 28 :** బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్ర పన్నుతోంది అని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఈ మేరకు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రియాంక గాంధీ నేతృత్వంలో ఇతర కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక గుర్తింపు సవరణ ను వ్యతిరేకిస్తూ ఈ ప్రక్రియపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు ప్రజల అభిప్రాయం లేకుండా ఎన్నికల తర్వాత ఓటర్లను మత కుల ప్రాతిపదికన వడపోసే ఈ ప్రయత్నాన్ని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే కుట్రగా వంశీకృష్ణ వర్ణించారు. ఇది ఓటర్లను వర్గీకరించే ఎన్నుకున్న ప్రభుత్వాన్ని డీల చేసే కుట్ర ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కోసం బహిరంగంగా పోరాడుతామని హెచ్చరించారు. ఓటర్లను తీసేయడం కాదు వారి గొంతుకను వినడమే ప్రభుత్వ బాధ్యత




అని పేర్కొన్నారు. దాదాపు గంటపాటు ఈ నిరసన కార్యక్రమం జరిపించారు వంశీకృష్ణ పోరాట ధోరణి ప్రియాంక గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఓటర్ హక్కు కోసం పౌర హక్కు కోసం పార్లమెంట్ గేట్ ఎదుట గలమెత్తి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తో పాటు పలువురు ఎంపీలు రాజ్యసభ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

**-పారిశుధ్యం మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలి**

**-తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలి.**

**-గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలి.**

**రైతులు అందుబాటులో ఎరువులు, యూరియా..**

**ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 28 :** ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు వ్యాధుల భారిన పడకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కరీంనగర్? ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్ఎండీఏ కమిషనర్? సర్ఫరాజ్? అహ్మద్? అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సర్ఫరాజ్? అహ్మద్ అదనపు కలెక్టర్ బిఎస్.?లతతో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా, ఎరువుల నిల్వలు, రోడ్ల పరిస్థితి తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వర్షాల వల్ల ప్రాణ నష్టం.. ఆస్తి నష్టం జరిగిందా.. పశు సంపదకు ఏమైనా ఇబ్బంది కలిగిందా.. వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా.. తాగునీరు ఏమైనా కలుషితమైందా. అని అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ వర్షాల వల్ల గ్రామాల్లో వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ, విస్తృతంగా పారిశు ధ్య పనులు చేట్టాలని సూచించారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలనీ, నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకుల్లో తాగునీరు కలుషితం కాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలనీ, జ్వరాలు వస్తే ప్రజలకు వెంటనే ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఒక వేళ మళ్లీ భారీ వర్షాలు కురిస్తే ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని, లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడా డెంగీ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. మొత్తానికి ప్రజలు ఏలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని అంశాలను ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగిత్యాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్, సెల్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎరువులు, యూరియా అమ్మకాలపై వివరాలు అడిగితెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఎరువులు అందించాలని సూచించారు. ఎరువుల గోదాంను పరిశీలించారు. రోజువారీ ఎరువుల అమ్మకాలపై ఆరా తీశారు. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ, అధికారులు గ్రామగ్రామానా ఫీవర్? సర్వే చేపట్టాలనీ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్? అహ్మద్ సూచించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా -2లో

### పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం

# ప్రోత్సాహకం అందించాలి

**మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 28 :** పాడిరైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం లీటర్ కు రూ.5 ప్రోత్సాహకం అందించాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పలు డైరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్లక్ష్యం చేసిందని, పలుమార్లు రైతులకు ప్రోత్సాహకం అందిస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులను ఆదుకోవడానికి మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లను సాగు చేస్తున్న రైతులకు క్వింటాలు రూ.500 బోనస్



అందిస్తుందని గుర్తు చేశారు. పాడి పరిశ్రమను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పాడి పరిశ్రమకు సైతం మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు వెల్లడించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంద్ర రాంచంద్రారెడ్డి, నాయకులు ఆకుల రాజరెడ్డి, కొక్కు గంగారాం, కాలగిరి సత్యనారాయణరెడ్డి, కట్ట ఆదర్శ్, శేఖర్ యాదవ్, మోహన్, అంజిరెడ్డి,పాల్గొన్నారు.

# గిరిజన నిధులు వారి అభివృద్ధికే ఖర్చుచేయాలి

**గతంలోలాగా నిధులు మళ్లించే ప్రసక్తేలేదు.**

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 28:** ప్రభుత్వం గిరిజనులకు కేటాయించిన నిధులకు వారి అభివృద్ధి కార్యక్రమాలకే ఖర్చు చేయాలి తప్ప ఇట్టి నిధులను మళ్లించే ప్రసక్తే లేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ స్పష్టం చేశారు.సోమవా రం హైదరాబాద్ మసబ్ ట్యాంక్ దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో నిర్వహించిన 7 వ గిరి జన సంక్షేమ



సలహా మండలి సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృ ద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి 7 వ గిరిజన సంక్షేమ సలహా మండలి సమావేశంలో పాల్గొని మాట్లాడా రు. డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయ క్, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, గిరిజన శాఖ కార్యదర్శి శరత్, గిరిజనసంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించా రు. ఐదు సంవత్సరాల తర్వాత గిరిజన సలహా మండలి సమావే శం ఏర్పాటు చేస్తున్నట్లు,గత ప్రభుత్వం గిరిజన సలహా మండలి సమావేశాన్ని పూర్తిగా విస్మరించ్చిందని,ఎస్టీల కష్టసు ఖాలు చర్చించడానికి ఈ సమా వేశాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం వల్ల గిరిజనుల సంక్షేమం విషయం లో ఎన్నో లోపాలు ఏర్పడ్డట్లు, గిరిజనుల అభివృద్ధి కోసం సల హాలు,సూచనలు చేస్తే గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి -2లో

## బోనస్ డబ్బుల కోసం ప్రజావాణిలో ఫిర్యాదు

**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జులై 28 :** మెట్ పల్లి మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన గుండెల నాగేష్ అనే రైతు సన్నరక వడ్ల బోనస్ డబ్బుల ఇప్పించాలంటూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రైతు నాగేష్ మాట్లాడుతూ గత యాసంగి సీజన్ లో సన్నరకం వడ్ల పండిస్తే ప్రభుత్వం నుంచి క్వింటాలుకు రూ.500 ఇస్తామని చెప్పడంతో పంట పండించగా నేటికి ఖాతాలో డబ్బులు జమ అవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ డబ్బుల ఇచ్చామని చెపుతుంటే తమ ఖాతాలో డబ్బులు జమ కాలేదని బోనస్ డబ్బుల కోసం ఫిర్యాదు చేసినట్లు రైతు తెలిపాడు.

## బస్సు స్టాండులో గుంతలు పూడ్చిన శ్రీ సాయి స్టోన్ క్రషర్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ బస్సు స్టాండ్ లో వర్షం కారణం గా గుంతలు ఏర్పడి బురదగా మారి ప్రయానికులు ఇబ్బంది పడుతున్న విషయాన్నిచురకలు పత్రిక వార్త ప్రచురించింది. ఇట్టి విషయంపై స్పందించిన వెల్గటూ ర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి స్టోన్ క్రషర్ వారు సోమవారం రెడ్ మిక్స్ కంకర డస్ట్ పంపించి బస్సు స్థాండ్ లోగుంతలుపూడ్చి ఉదారతచాటుకున్నారు.సమస్య పరిష్కరించిన శ్రీ సాయి స్టోన్ క్రషర్ యాజమాన్యానికి బస్సు స్టాండ్ కంట్రోలర్ బండారి సత్యనారా యణ ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**-మొత్తం 204 దరఖాస్తుల రాక**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట జూలై 28 :** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 204 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 48, డీఆర్డీఓకు 28,ఎస్ డీ సీ కి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారి 7, జిల్లా విద్యాధికారికి 6, సెస్, జిల్లా ఉపాధి కల్పన శాఖకు నాలుగు చొప్పున, మైన్స్, జిల్లా వైద్యాధికారి, డీసీ ఎస్ ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్ డీ ఎస్ ఎల్ ఆర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, ఎస్ సీ కార్పొరేషన్, సీ పీ ఓ కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని పరామర్శించిన జర్నలిస్ట్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 28 :** పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణనుతెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ సోమవారం పరామర్శించారు.పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ పరామర్శించారు. పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తండ్రి ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం కన్నుమూశారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారంలోని ఓ పంక్షన్ హాల్‌లో జరిగిన దశ దిన పెద్ద కర్మలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ పాల్గొన్నారు. ముందుగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణను పరామర్శించారు. అనంతరం ఐలయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ల్కెసెట్టి రాజు, కలవేన రాజేందర్, పిల్లి రమేష్, న్యాయవాదులు సిరిమల్ల అనిల్, అవినాష్ తదితరులున్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి....**
వైద్యాధికారులతో మాట్లాడారు. మండలంలో ప్రజలకు ఏమైనా జ్వరాలు.. వ్యాధులు సంభవించాయా..? మందులు అందుబాటులో ఉన్నాయా..? వ్యాధుల నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు.. మండలంలో పరిస్థితి ఎలా ఉంది.. అని వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సర్ఫరాజ్? అహ్మద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా చెత్త నిల్వ ఉంచకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. జ్వరాలు, వ్యాధులు రాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. తనను ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించిందనీ, జిల్లాలో వర్షాలు, వరద పరిస్థితులను గమనించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని స్పష్టం చేశారు. వర్షాల వల్ల కొడిమ్యాల మండలంలో ఏమైనా నష్టం జరిగిందా.. ప్రాణ నష్టం.. పశువులకు, గొర్రెలు, మేకలకు హానీ కలిగిందా అని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్?సీలో ఓపీ, ఇన్ పేషెంట్?ల వివరాలు కనుక్కున్నారు. మందులు ఉన్నాయా.. అన్ని అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమయ పాలన పాటించాలన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్? చేపట్టాలనీ, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సర్ఫరాజ్? అహ్మద్? సూచించారు. శానిటేషన్? పనులు వేగవంతం చేయాలనీ, చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. అనంతరం పీహెచ్?సీలో ఆయన మొక్కను నాటారు. ఆయా కార్యక్రమాల్లో జగిత్యాల అదనపు కలెక్టర్? బీఎస్? లత, ఆర్డీఓ మధుసూదన్?, జిల్లా వైద్యాధికారి కే. ప్రమోద్? కుమార్?, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిధులు వారి అభివృద్ధికే ఖర్చుచేయాలి

**మొదటి పేజీ తరువాయి...**
న్యాయం చేస్తానన్నారు.గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం చేసే పనులకు బిల్లులను సకాలంలో చెల్లిస్తామన్నారు.బిల్లుల చెల్లిం పుల విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలను ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కానివ్వమనిగిరి జన ప్రాంతాల్లో రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం మీద అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గతంలో మాదిరిగా నిధులను పక్కదారి పట్టించవద్దని,పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లురావడం లేదని ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించవద్ద ని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. గిరిజన సంక్షేమం విషయం లో గత ప్రభుత్వం చేసిన తప్పుల ను సరిచేస్తున్నట్లు, గతంలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని పంచాయతీ రాజ్ గ్రామీనాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. గిరిజన గ్రామాలకు కనీస రోడ్లు,బ్రిడ్జిలులేక ఇబ్బంది పడుతున్నారని, ఉండటానికి ఇండ్లు లేవని, ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు, ఎస్టీల ఇందిరమ్మ ఇళ్ళ విషయం లో కనీస స్థల అర్హత ను సదలించాలన్న డిమాండు ఉందని ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామ ని మంత్రులు అడ్లూరి, సీతక్క తెలిపారు.

## కౌశిక్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నేతలు ఫేక్ సోషల్ మీడియా అకౌంట్ ల ద్వారా ఫేక్ ప్రచారం చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ నేతలు కోరారు. సోమవారం బిఆర్ఎస్ నాయకులు సిఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు సమర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కౌశిక్ రెడ్డి పై అసభ్యకరమైన పదజాలంతో పోస్టులు పెడుతున్నారని కుటుంబ సభ్యులను దూషిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా కౌశిక్ రెడ్డిని ఎదుర్కోలేక కుట్రతో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారం చేస్తున్న అకౌంట్లను గుర్తించి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బండ శ్రీనివాస్, గందె శ్రీనివాస్, సత్యనారాయణ రావు, తక్కల్లపల్లి రాజేశ్వరరావు, పోల్నేని సత్యనారాయణ రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం




కరీంనగర్, జూలై 28:-రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేశామని, ముఖ్యంగా కరీంనగర్ నగర పాలక సంస్థపై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని బొమ్మకల్, సలఫీ నగర్ ప్రాంతంలో 34వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని గులాం అహ్మద్ ప్రారంభించారు. 34వ డివిజన్ ఇంచార్జి ఖాజా మజహరోద్దీన్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరై, 150 మంది యువకులు, డివిజన్ పెద్దలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి గులాం అహ్మద్ సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని ప్రకటించారు. కరీంనగర్ లో 25డివిజన్లలో గెలిచి తాము సత్తా చాటుతామన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, 15 కార్పొరేటర్లు గెలిపిస్తే, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి అభ్యర్థిని ఎంఐఎం నుంచి బరిలో ఉంచుతామని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పిన మాటను గుర్తు చేశారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. రామగుండం, పెద్దపల్లి, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, తాజా మాజీ కార్పొరేటర్లకు, నగర కమిటీ నాయకులకు 34డివిజన్ ఇంచార్జి మజహరోద్దీన్ ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, హాఫీజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అజర్ దబీర్, కాజమ్ ఖాన్, అన్నేమల్ల సురేశ్, శేఖర్, అసదుల్లా బేగ్, అప్సర్, ఖాదర్, నవాజ్, ఏజ్దాని, షేరా, వలి, షాకిర్ నహ్దీ, అమిన్, షాదాబ్, రజాక్, సుల్తాన్ మీర్జా అబ్దుల్లా ఖాన్, అమిన్ జైన్, షాదాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలకు శ్రావణ సందడి

**-గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,యామపుర్,ఫకీర్ కోండాపుర్, వేములకుర్తి, బర్ధిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ఆలయలలో శ్రావణ మాసం పురస్కరించుకొని సోమవారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుండే భక్తులు గోదావరి పుణ్య స్నానాలను అచరించి సమిపం లోని శివలయాలలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. శ్రావణ మాసంలో నిత్యం





భక్తుల సందడి ఉండే అవకాశం ఉన్నందు న ఆలయ పరిసరాల్లో తగు ఏర్పాట్లతోపాటు,పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని గోదవరి నది అలాయలలో భక్తులు అలయకమిటీ ముదస్తు సుచనలు జారిచేశారు. పలు చోట్ల అన్నప్రసాద కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో అయా గ్రామల అర్చకులు,అలయకమిటీ సభ్యులు,భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**శ్రావణ సోమవారం ఎందుకంత ప్రత్యేకమైంది...**

మన సంస్కృతీ సాంప్రదాయాల్లో శ్రావణ మాసానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అందుకే ఈ మాసాన్ని పూజల మాసం లేదా శుభాల మాసం, లేదా పండగల మాసం అని పిలుస్తుంటారు. ఈ నెలలో ఈరోజు...ఆ రోజు అని కాకుండా అన్ని రోజులూ శుభకరమే. ఈ మాసంలో ప్రతి ఇంట్లో పూజలు జరుగుతుంటాయి. ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోతాయి. శ్రావణమాసంలో వచ్చే ప్రతిరోజుకు ఎంతో విశిష్టత ఉంటుంది. ఈ మాసమంతా శ్రవణ నక్షత్రం ఉండటమే దీనికి కారణమని పండితులు చెబుతుంటారు. అయితే శ్రావణమాసంలో వచ్చే ప్రతి సోమవారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముక్తిప్రధాత ముక్కంటి శివుడికి సోమవారం అంటే ఎంతో ప్రీతికరమైంది. ఈరోజు శివుడిని పూజిస్తే స్వామి కటాక్షం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. లింగస్వరూపుడైన ఆ దేవదేవుడిని అభిషేకాలు,ప్రార్థిస్తేశుభాలు అర్చనలతో పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్ముతుంటారు. అనవాయితిగా శ్రావణ మాసం మంచి శుభ ఫలితాలు ఇస్తుదంటు భక్తుల విశ్వాసం.

# గోదావరిలో పెరిగిన నీటిమట్టం

**-రైతుల్లో చిగురించిన ఆశలు**
**-ఊపందుకున్న వరి నాట్లు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (28) :** గత నాలుగు రోజులుగా మోస్తరు వర్షం కురిసింది. వర్షాలు ఆలస్యం కావడంతో ఆందోళనలో ఉన్న రైతులకు తాజాగా కురుస్తున్న వర్షాలు ఊరట కలిగించాయి. అడప దడప వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుండటంతో వానాకాలం సాగుపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మొక్క



జొన్న,పసుపు, సోయాబీన్, తదితర పంటలు, కూరగాయల తోటలకు ఈ వర్షాలు జీవం పోస్తున్నాయి. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో గోదవరి నది మెదలవుతుంది. ఇప్పటివరకు గోదవరి నది భోసిపోయి రాల్లు తెలగ ప్రస్తుతం వచ్చిన వర్షాల తో కోంత జలం చెరటం తో మడుగులో నిరు నిలిచాయి. గోదవరి నది ఎర్దండి,ములరాంపూర్, వేముల కుర్తి,యామపుర్, ఫకీర్ కోండాపుర్ తోపాటు వేములకుర్తి గంగనాల ఆయకట్టు క్రింద ఇబ్రహింపట్నం మండలం లోని ముదుగ్రామలతో పాటు ,మల్లపుర్ మండలం లోని నడికుట, మొగిలిపేట్, ఓబలాపూర్ ,సంఘం శ్రీరాంపూర్ దాంరాజుపల్లి, వాల్గొంథ గ్రామాలలో అధిక మొత్తంలో రైతులు వందల ఎకరాలలో వరి పంటను గోదావరి నమ్ముకుని తూకాలు వేయగా ప్రస్తుతం వర్షాల రాకతో రైతులలో ఉత్సాహం వచ్చింది. గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు నాట్లు వేసె పనులలో నిమగ్నమయ్యారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్, కోజన్ కొత్తూర్,కోమటి కొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, బర్ధిపూర్ గ్రామాలలో సోమవారం ఎంపిడిఓ రామకృష్ణ పర్యటించారు ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగ పూర్తి చేసుకోవాలని ఇండ్ల లబ్ధిదారులకు సుచించారు. మరియు ఎవెడభ్యుఎవెస్ యాపు లో లబ్ధిదారుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో అదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ రామకృష్ణ రాజు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యాలయంలో వన మహెూత్సవం




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కాకతీయ విద్యాలయం స్కూల్ లో సోమవారం వన మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వన మహెూత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల ఆవరణలో చిన్నారులు ,ఉపాధ్యాయులు కలిసి మొక్కలు నాటారు. అనంతరం కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ రాపెల్లి సంజయ్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు వృక్ష సంపద ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విధ్యర్దులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పీపీ రామకృష్ణను పరామర్శించిన కృష్ణారావు

**-యామపుర్, వేములకుర్తి గ్రామాలలో మృతుల కుటుంబాలకు పరామర్శ**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో ఆర్మూర్ పీపీ గుడ్ల రామకృష్ణ నాన్నమ్మ మృతి చెందగా సోమవారం అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు పాల్గొన్నారు. వారి కుంటుబ సభ్యులను, గుడ్ల నాగరాజు ను పరామర్శించి మృతిపట్ల సంతపం తెలిపారు. అంతకు ముందు యామపూర్ గ్రామం లో నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన యువకుడు ఎలాల జగన్ మృతిచెందగా వారి తల్లి దండ్రులు భూమారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించరు. కాంగ్రెస్ నాయకులు కిశే కొమ్ముల తుక్కారెడ్డి సతిమని మృతిచెందగావారి కుమారుడు సంతోష్‌తో పాటు కుటుంబ సభ్యులను పమర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యామపుర్ సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, పెంట లింబాద్రి, నాంపల్లి వేంకటాద్రి,గుమ్మల రమేష్, బుర్రి ముత్యం,తరి రామానుజం, క్యాతం తిరుపతి రెడ్డి,తలారి ఆనంద్, మోర్తాడ్ గంగారెడ్డి, కనుక నగేష్,ఏలేటి జనార్ధన్, రావుల గణేష్,దశరథం, విగ్నేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 28 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసల కు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై



సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 93 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, డిఆర్డిఒ రఘు వరన్, డీపీవో మధన్ మోహన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**-ఇందిరమ్మ ఇల్లు పథకంతో నెరవేరుతుంది**
**కాంగ్రెస్ నాయకులు రాంప్రసాద్**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 28 :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంప్రసాద్ సోమవారం రోజు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కొరకు పనులు ప్రారంభించిన సందర్భంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఇందిరమ్మ ఇల్లు నిర్మించే తీసుకురావడం ఎంతో సంతోషం గా ఉందని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణంలోని 18 వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ ప్రారంభోత్సవంలో నాయకులు పాల్గొనగా ఈ సందర్భంగా లబ్ధిదారులు వారిని సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, 25వ వార్డు ఇన్చార్జి రాంప్రసాద్, నాయకులు , మొహ్సిన్, సజ్జద్ , ముజ్జు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పీపీ రామకృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (28) :** యామపుర్, వేములకుర్తి గ్రామలలో మృతుల కుటుంబాలకు పరామర్శ జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం వేములకుర్తి గ్రామం లో ఆర్మూర్ పీపీ గుడ్ల రామకృష్ణ నాన్నమ్మ మృతి చెందగా సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారి కుంటుబ సభ్యులను, గుడ్ల నాగరాజును పరామర్శించి మృతి పట్ల సంతపం తెలిపారు. అంతకు ముందు యామపూర్ గ్రామంలో నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన యువకుడు ఎలాల జగన్ మృతిచెందగా వారి తల్లి దండ్రులు భూమారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించరు. కాంగ్రెస్ నాయకులు కిశే కొమ్ముల తుక్కారెడ్డి సతిమని మృతి చెందగా వారి కుమారుడు సంతోష్ తో పాటు కుంబసభ్యులను పమర్శించారు.



పరామర్శించిన వారిలో మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు కాలేయం పట్ల అవగాహన కల్గి ఉండాలి

**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జులై 28 :** ప్రతి ఒక్కరు కాలేయం పట్ల అవగాహన కల్గి ఉండాలని డా జి. రమేష్ రెడ్డి అన్నారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం మెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సురక్ష హాస్పిటల్ డా జి. రమేష్ రెడ్డి ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలేయం గురించి అవగాహన చేసుకోవాలని ప్రతి




మనిషికి కాలేయం ద్వారా అన్ని నాడీలకు రక్త ప్రసరణ జరుగుతుందని కాలేయం ముఖ్య కారణమని, బయట ఫుడ్ అతిగా తిన్నవారికి, మాదక ద్రవ్యాలు దురాలవాట్లు ఉన్నవారికి, ఆయిల్ పదార్థాలు అతిగా తినేవారికి కాలేయం అనారోగ్యం ఏర్పడుతుందని, అప్పుడు మొదట్లో తెలిస్తే మందులతో నయం చేయవచ్చన్నారు. విద్యార్థులు మద్యం మాధక ద్రవ్యాలకు లోను కాకుండా జాగ్రత్తగా ఉండాలని, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలేయ వ్యాధి పై అవగాహన సదస్సుకు వచ్చి విద్యార్థులకు అవగాహన చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ రమేష్ రెడ్డి, కాలేజీ స్కూల్, ప్రిన్సిపల్, హెడ్మాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ , ఇల్లెందుల శ్రీనివాస్, మద్రి భాస్కర్, బొమ్మల శివ, ఆల్ రౌండర్ గంగాధర్, ప్రిన్సిపల్ దేవరాం , అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పేరుతో వరి నాటు ప్రదర్శన...

**-జగిత్యాల జిల్లాలో పొలంలో శోభారాణి వినూత్న ప్రదర్శన**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 28 :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని పొలంలో వరి నారుతో చాటి చెప్పి అందరికి ఆదర్శంగా నిలిచారు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి. శోభారాణి ప్రతి సారి తన పొలంలో కాంగ్రెస్ నేతలైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి పేర్లను పొలంలో తానే స్వయంగా వరి నారుతో రాస్తూ కాంగ్రెస్ పార్టిలోని నాయకులపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకుంటున్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి మాజీ సర్పంచ్, పెగడపల్లి మాజి జడ్పిటీసి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి సోమవారం వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తుండగా తన ఆలోచనకు పదునుపెట్టి ప్రతి ఏడు లాగానే ఈ సారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించి రైతుల పక్షపాతి సీఎం అని చాటిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తెలంగాణలో ఏడాదిన్నర క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా పిదప మహిళాలకు ఉచిత బస్సు సౌకర్యం , నూతన ఉద్యోగాల నియామకాలు, రైతులకు 2 లక్షల రుణమాఫీ, 500 లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న సీ ఎం ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేయడానికే తాను పొలంలో రేవంత్ రెడ్డి పేరును వరి నారుతో ప్రదర్శించానని శోభారాణి తెలిపారు. శోభారాణిని కాంగ్రెస్ శ్రేణులతో పాటు, ప్రజలు నేటిజన్లు అభినందించారు.

## మెటపల్లి క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చెయ్యాలి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూలై 28 :** మెటపల్లి క్లబ్ శాశ్వత సభ్యుల వారసులు మెట్టుపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీసర్ ని కలిసి మెటపల్లి క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మెట్టుపల్లి క్లబ్ అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగిందని శాశ్వత సభ్యుల వారసులమైన మాకు తీవ్ర అన్యాయం జరిగిందని శాశ్వత సభ్యులుగా ఉన్న మా కుటుంబ సభ్యులకు తెలపకుండా ఇష్టానుసారంగా క్లబ్బును రిజిస్ట్రేషన్ దానిని రద్దు చేసి మాకు న్యాయం చేయాలని అలాగే పోలీస్ స్టేషన్లో ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తమకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్ల అర్జున్. ధర్మపురి నందు. సుధీర్ప. పవన్. జయప్రకాష్. దొంతుల వెంకటేశ్వర్లు. అలకట్టు మణిదీప్. తదితరులు పాల్గొన్నారు.


## ముంబాయి డయాగ్నోస్టిక్‌ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూలై 28 :** మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామంలో ముంబాయి డయాగ్నోస్టిక్ ను సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ముంబాయి డయాగ్నోస్టిక్ నిర్వాహకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,జూలై 28 :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట, రాఘవపేట, నడికుడ,మొగిలిపేట,ఓబులాపూర్,ధాంరాజ్ పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి వెంకట్రావుపేట,రేగుంట,సాతారం, గుండంపల్లి, చిట్టాపూర్, సిరిపూర్,కుస్తాపూర్,రత్నాపూర్ గ్రామాలకు వెళ్లి.. 5,706,612 యాభై ఏడు లక్షల ఆరువేల ఆరు వందల పన్నెండు రూపాయల విలువగల 57 కల్యాణ లక్ష్మీ చెక్కులను..5,58,000 ఐదు లక్షల యాభై ఎనిమిది వేళ రూపాయల విలువగల 18 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

# 90 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**-పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం**
**-10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను వంచించింది**
**-పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జులై 28 :** పెద్దపల్లి మండలం, గౌరెడ్డిపేట,ముత్తారం గ్రామాల్లో సోమవారం రోజున 90 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభోత్సవం చేసి అలాగే గౌరెడ్డిపేట , ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు ఎంపీడీఓ శ్రీనివాస్,మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో నర్సింహా రెడ్డి,నుగిళ్ల మల్లన్న,సయ్యద్ మస్రత్,సందనవేణి రాజేందర్, కలవేణి మహేందర్, ఏడల్లి శెంకర్, ముత్యాల నరేష్,ఆర్కుటీ సంతోష్,కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి,కొమ్ము శ్రీనివాస్, పోల్సని మల్లేష్,కొమ్ము కర్ణాకర్,కొమ్ము అభిలాష్, చిట్టావేన మోహన్,నల్లగొండ కుమార్, గుర్రం రమేష్, ఏద్దు కుమార్, కోట శరత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 28 :** మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన ఇటీవలే మృతి చెందిన ఇరు కుటుంబాలకు పద్మశాలి మండల సంఘం సభ్యులు అండగా మేమున్నామంటూ ఆర్థిక సహకారం అందించి మానవత్వం చాటుకున్నారు. రాఘవపట్నం గ్రామానికి చెందిన ఓడ్నాల మల్లేశం , కొలిపాక రాజేశం లు అనారోగ్యం తో కొద్దిరోజుల క్రితం మృతి చెందగా పద్మశాలి మండల సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబా లకు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం అందించి అండగా ఉండాలని కోరారు. మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తి తో ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించిన దాతలకు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లె మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, మండల పద్మశాలి సంఘం కార్యదర్శి అంకం భూమయ్య, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చౌటుపల్లి తిరుపతి,కోశాధికారి అంకం లింబాద్రి, రాఘవపట్నం మాజీ ఉపసర్పంచ్ ఓడ్నాల ఆంజనేయులు,సంఘం అధ్యక్షు లు వెంగల్ దాస్ మల్లేశం, ప్రధాన కార్యదర్శి అంకం గణేష్,కొలిపాక రాజేశం,కోలిపాక నారాయణ, కొలిపాక రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి పరామర్శ



**చురకలు విలేకరి,కోరుట్ల,జులై 28 :** కోరుట్ల మండలంలోని ఐలాపూర్ యూసుఫ్ నగర్ గ్రామాలలో పలు కుటుంబాలను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. మండలంలోని ఐలాపూర్ కు చెందిన పోట్ట గంగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని, మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో బత్తిని పెద్ద రమేష్ ఇటీవల గల్ఫ్ దేశంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. జువ్వాడి వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ శశిధర్ రెడ్డి తదితరులున్నారు.

# ఎల్‌ఓసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, బీర్‌పూర్, జులై 28 :** బీర్ పూర్ మండలంలోని నరసింహుల పల్లె గ్రామానికి చెందిన హుమేర కౌసర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా గ్రామ మాజీ సర్పంచ్ ప్రభాకర్ కౌసర్ ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించి కౌసర్ కుటుంబ సభ్యులకు సోమవారం హైదరాబాద్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు.వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులతో మాట్లాడి కౌసర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎల్‌ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు కౌసర్ కుటుంబసభ్యులు,గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# పొగాకు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి




**చురకలు విలేకరి,కోరుట్ల, జులై 28 :** పొగాకు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జటి వెంకటేష్ అన్నారు. సోమవారం నశా ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గుజ్జటి వెంకటేష్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి హనికరమని, పొగత్రాగడం, నోటి ద్వారా పోగాకు ఉత్పత్తులను సేవించడం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు చూపుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు పరామర్శ




**చురకలు విలేకరి,కోరుట్ల,జులై 28 :** పాత్రికేయుడు గోరువంతుల నారాయణ కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యుల సూచన మేరకు కాలును తొలగించాల్సి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం నారాయణ స్వగ్రామం ఎకిన్‌పూర్ కు వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయుడు అలీ నవాబ్‌ను కూడా ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# గంజాయి పట్టివేత

**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 28 :** మండల కేంద్రంలోని రాష్ట్ర రహదారిపై సోమవారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడి వద్ద నుండి 110 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని యువకున్ని అరెస్ట్ చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు రాష్ట్ర రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయిని తరలిస్తున్న యువకున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకుడి వద్ద నుండి 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

# కోటిలింగాలలో శ్రావణ మాసం సందడి



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 28 :** గోదావరి తీరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటి లింగాలలో సోమవారం శ్రావణ మాసంతో పాటు శివుడికి ప్రీతిపాత్రమైన సోమవారం కూడా కలిసి రావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి పుణ్య స్నానాలకు తరలివచ్చారు. కోటేశ్వర స్వామి వారిని దర్శించుకు న్నారు. పుణ్య స్నానాలకు వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# భారం సాకుతోనే సంక్షేమ పథకాలకు దూరం

**-బీఆర్ఎస్ గత పాలనపై కవ్వంపల్లి ఘాటు విమర్శ**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 28 :** ప్రభుత్వ ధనాన్ని విచ్చల విడిగా దుబారా చేసిన గత బీఆర్ఎస్ పాలకులు ప్రభుత్వంపై భారం పడు తుందనే సాకుతోనే కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు.సోమవారం బెజ్జంకి మండల కేంద్రంలోని సీఎన్ హెచ్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరుకు సంబంధించిన ప్రొసీంగులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకులకు ప్రజా సంక్షేమం పై చిత్తశుద్ధి లేదనకపోవడానికి కొత్త రేషన్ కార్డులు,ఇండ్లు మంజూరు చేయకపోవడమే కారణమని పేర్కొన్నారు.అందుకే ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందనే సాకుతో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రచార ఆర్భాటాలకు విచ్చల విడిగా డబ్బు ఖర్చు చేసిన బీఆర్ఎస్ పాలకులు ఆర్థిక భారాన్ని సాకుగా చూపడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన అప్పులు, వాటికీ వడ్డీలు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామన్నారు.అందులో భాగంగా తాజాగా ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అమలు చేస్తూనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన వివరించారు.అర్హులైన వారందిరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇంటి స్థలం లేని వారి కూడా స్థలాలు ఇప్పిస్తూ ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేయడానికి గతంలో మాదిరి అడ్వర్టైజ్మెంట్‌ల పేరిట డబ్బు వృథా చేయబోమన్నారు.ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందిన ప్రజలే ప్రభుత్వ పథకాల ప్రచార సాధకులని డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండలానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులతోపాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.బెజ్జంకి మండల తహసిల్దార్ పీ చంద్రశేఖర్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కడవెరుగు ప్రవీణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, బెజ్జంకి దేవస్థానం కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**భవిత కేంద్రం పనులకు భూమి పూజ**

బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రూ.7.50 లక్షల నిధుల తో చేపట్టే భవిత కేంద్రం భవన నిర్మాణ పనులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం భూమి పూజ చేశారు. వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చేసేందుకు వీలుగా ఈ భవన నిర్మాణం చేపడుతున్నారు. ఫిజియోథెరపీ, వ్యాయామానికి సంబంధించిన యంత్ర పరికరాలు,ఇతర సామాగ్రిని అందు బాటులో ఉంచుతారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహతి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు సంతోషం మహమ్మద్ సాదిక్, బైరా సంతోష్, పులి సంతోష్ రంగోని రాజు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వీరాపూర్‌లో ...**

బెజ్జంకి మండలం వీరాపూర్ గ్రామంలో 8 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన అంగన్ వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం భూమిపూజ చేశారు.

**దాచాపూర్‌లో...**

దాచాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే అంగన్ వాడీ కేంద్ర భవన నిర్మాణానికి భూమి చేశారు. అనంతరం రూ. 6 లక్షలతో నిర్మించిన వంట గది షెడ్ ను, 62.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.

**రాంసాగర్‌లో...**

రాంసాగర్ గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. అలాగే కొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు.ఆయా కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులికృష్ణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, బెజ్జంకి దేవస్థానం కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, పార్టీ నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, రాసూరి మల్లికార్జున్, బైర సంతోష్,పులి సంతోష్,గూడెల్లి శ్రీకాంత్, పోతిరెడ్డి మధుసూదన్ , చెప్యాల శ్రీనివాస్, పర్స సంతోష్, కొంకటి రాములు, రెడ్డి రామకృష్ణ, బోనాల అయిలయ్య, దోనె వెంకటేశ్వరరావు, అడక నర్సింగం, బొనగం రమేశ్, ఐల్నేని శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు అంకితం కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ టీం

**-కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, జూలై 28 :** ప్రజాసేవకే అంకితం కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ టీం అని చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండలంలోని గొల్లపల్లెలో కార్యదర్శి అమీనా భాను పేరా పల్లిలో ఇన్చార్జి కార్యదర్శి బచ్చల ప్రసాద్ కు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలను అందజేశారు. సామాజిక సేవయే పరమావధిగా ఏర్పాటైనదే కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అని ఆ.. ఆశయం.. ఆకాంక్షల సాధనలో ముందుకు సాగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గొల్లపల్లి 50 గ్రామ పంచాయతీకి పేరపల్లికి 30 చొప్పున ఎల్.ఈ. డి వీధి లైట్లను ఈ వీధి దీపాలకు లయన్, కాంట్రాక్టర్ గుమ్మడి అంజయ్య ఆర్థిక సహకారంతో ఆయా గ్రామ కార్యదర్శులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలం లోని కమాన్ పూర్, జూలపల్లి, గుండారం, పెంచికల్ రొంపి కుంట నాగారం పెంచికల్పేట్ పేట్ గ్రామాలకు ఇప్పటికే వీధి లైట్లు పంపిణి చేశామన్నారు.అలాగే గ్రామ పంచాయతీలకు అందజేశామని, వీధి లైట్లను అందించడం జరుగుతుందన్నారు. తాము అందించిన వీధి లైట్లను ఆయా గ్రామాల్లో వీధి లైట్లు వెలగని చోట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సద్వినియోగం చేయాలని కోరారు. అలాగే ఆగస్టు 4 వ తేదిన రొంపికుంట గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో “ఉచిత కంటి వైద్య శిభిరం “ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లయన్ మచ్చగిరి రాము లయన్ జబ్బర్ ఖాన్ లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ సభ్యులు అనవేన లక్ష్మిరాజం, మాజీ సర్పంచ్ సిల్లారపు మల్లయ్య గ్రామ కార్యదర్శిలు అమీనా బేగం బి ప్రసాద్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జులై 28 :** జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘ నూతన కార్యవర్గం ఇటీవలే ఎన్నిక కాగా సోమవారం జిల్లా అధ్యక్షుడు మూగళ మారుతి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావులు అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబసభ్యులకు అప్పగింత




**చురకలు విలేకరి,బీర్పూర్, జులై 28 :** బీర్‌పూర్ మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన మందపల్లి నర్సవ్వ(79) అనే వృద్ధురాలు తప్పిపోయింది. దీంతో కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ధర్మపురి మండలం రాయపట్నం చెకో పోస్టు వద్ద పోలీసులు ఓ వృద్ధురాలిని గుర్తించి ఆమెతో మాట్లాడగా తన గ్రామం రేకులపల్లి అని. తాను తప్పిపోయి ఇక్కడి చేరినట్లు తెలిపింది. దీంతో ధర్మపురి పోలీసులు ఈ విషయాన్ని నర్సవ్వ కుటుంబసభ్యులకు తెలిపారు. నర్సవ్వ కుటుంబసభ్యులు రాయపట్నం చెకోపోస్టుకు చేరుకోగా నర్సవ్వను పోలీసులు కుటుంబసభ్యులకు క్షేమంగా అప్పగించారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి




**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 28 :** స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని గొల్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ అన్నారు. సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోస్కుల జలంధర్ ఆధ్వర్యంలో గుంజపడుగు గ్రామంలో విస్తృత స్థాయి బీఆర్ఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నక్క శంకర్, వెంకట మాధవరావు, బొల్లం రమేష్, ఆవుల సత్యం, కాముపెల్లి హనుమాన్లు, నేరెళ్ల గంగారెడ్డి, బలభక్తుల కిషన్, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, బోయబోతు గంగాధర్, ఎర్రవేణి రమేష్, అలిశెట్టి రవి, కందుకూరి సత్తన్న, నల్ల శ్యామ్, రవీందర్ రావు, కోక్క అంజి, ఓరగంటి అశోక్ రావు, గోపాల్ రావు, సత్తన్న, భూమన్న, కందుకూరు చిరంజీవి, జంగిలి సురేష్, బోలిశెట్టి రాజిరెడ్డి, వరద రవి, గోలి గంగారెడ్డి, గంగ రాజ్యం, గోస్కుల రాజన్న, కడబండ వెంకటి, బండి విజయ్, కలకోట సత్యం, వీరస్వామి, బోయపోతు వనిత, కల్లూరి శోభన్, రత్నం, వెంకటేష్, నవ తిరుపతి, అంజన్న, తూర్పాటి రవి, కొత్తూరు రవి, పొలవేణి పోచన్న, సాన లింగన్న ,గాంధీ, రంగు మహిపాల్ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల కోసం సొంత డబ్బులతో ఒక్క స్కూల్ నిర్మించారా..?

**-ఎంఐఎం నాయకులు చేసిన సైకిళ్ల పంపిణీ చూసి బండి సంజయ్ కాపీ కొట్టారు**

**-ఎంఐఎం పార్టీ చొరవతో ముస్లిం డివిజన్లలో వందల కోట్ల అభివృద్ధి జరిగింది**


**-ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూలై 28 :** సెక్యులర్ వాదుల దేశభక్తిని నిత్యం శంకించే బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ నాయకులు, ముస్లింలను బూచిగా చూపిస్తూ, హిందువులను ఓటు బ్యాంకుగా మాత్రమే మార్చుకొని రాజకీయ లబ్ది పొందుతున్నారని, స్వాతంత్రం వచ్చిన నాటి నుండి, నేటి వరకు పేదల కోసం తమ సొంత డబ్బులతో ఒక్క స్కూల్ కట్టించి, నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన దాఖలాలు కనిపించవని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, ఆదివారం రాత్రి నగరంలోని కశ్మీర్ గడ్డలోని ఓ ఫంక్షన్ హాల్లో 43, 61వ డివిజన్ల బాధ్యులు బర్కత్ అలీ, ఆతిన ఆధ్వర్యంలో 200మంది యువకులు, పెద్దలు ఎంఐఎంలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి గులాం అహ్మద్ ఎంఐఎంలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన రెండు డివిజన్ల స్థాయి సదస్సులో గులాం అహ్మద్ మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ నిరుపేదల కోసం విద్యాసంస్థలను స్థాపించి, ఉచితంగా ప్రతి ఏడాదికి 22000 మంది విద్యార్థులను చదివిస్తున్నారని చెప్పారు. ఇలాంటి మంచి పనులను నాటి జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మొదలుకొని, నేటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా, బండి సంజయ్ వరకు పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు, తమ సొంత డబ్బులతో ఒక్క స్కూల్ ను నిర్మించారా అని ప్రశ్నించారు. గోదాం గడ్డలో గత రెండేళ్ల క్రితం ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ కుటుంబ సభ్యులు విద్యార్థుల కోసం ఉచితంగా సైకిళ్లను తమ సొంత డబ్బులతో పంపిణీ చేస్తే, అట్టి కార్యక్రమాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కాపీ కొట్టారన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల నుండి వచ్చే సీఎస్ఆర్ నిధుల (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వారా మాత్రమే బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. ఈసైకిళ్లు మోడీ గిఫ్ట్ అని చెప్పడం, వాళ్లు పంపిణీ చేసే సైకిళ్లకు కాషాయపురంగు పులమడం ఎంతవరకు సమంజసమో సభ్య సమాజం ఆలోచించాలన్నారు. ఎంఐఎం పార్టీ చొరవతో నగరంలోని దళిత, ముస్లిం డివిజన్లలో స్మార్ట్ సిటీ ద్వారా వందల కోట్ల అభివృద్ధి పనులు జరగాయని పేర్కొన్నారు. కాశ్మీర్ గడ్డలో మోడల్ రైతు బజార్ నిర్మాణంతో పాటు గోదాం గడ్డలో మోడల్ దోబీ ఘాట్ నిర్మాణం ఎంఐఎం కృషి వల్లనే జరుగుతుందన్నారు. 2005–2006లో కాలంలో శాసహబ్ మొహళ్ల నుంచి నగరంలోనే అత్యధికంగా 1280పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాలు ఇప్పించిన ఘనత ఎంఐఎం కార్పొరేటర్ రాఫియాసుల్తానా కే దక్కిందన్నారు. జగిత్యాలలో ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దీన్ కృషి ఫలితంగా 900డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ముస్లింలకు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఎంఐఎం పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై యువకులు, సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం, విస్తరణ కోసం బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు చేరికలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నాయకులు బర్కత్ అలీ, ఆతిన, ఖమరొద్దీన్, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, అజర్ దబీర్, అన్వేమల్ల సురేశ్, మొహసీన్, సాజిద్, అన్వర్ ఖాన్, ఖాజా మజహరొద్దీన్, అజ్మత్ అలీ, ఖాలీద్, నసీం ఖాన్, అశు, అబిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం శుభప్రదమైన మాసం

**-శ్రావణ మాస పూజా విశేషాలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 28 :** "" సృష్టి,స్థితిలయ కారకులైన త్రిమూర్తులలో స్థితికారుడు, దుష్ట శిక్షకుడు, శిష్టరక్షకుడు అయిన శ్రీమహావిష్ణువుకు, ఆయన దేవేరి అయిన శ్రీమహాలక్ష్మికి "" అత్యంత ప్రీతికరమైన, వివిధ వ్రతాలు, పూజలు ఆచరించడం వలన విశేష ఫలితాలు, సకల సౌభాగ్యాలను ప్రసాదించే దివ్యమైన మాసం "శ్రావణ మాసం" చాంద్రమానం ప్రకారం శ్రావణమాసం ఐదవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు శ్రవణ నక్షత్రం సమీపంలో ఉంటాడు కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది . శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం "శ్రవణ నక్షత్రం" అటువంటి శ్రవణ నక్షత్రం పేరుతో ఏర్పడిన శ్రావణ మాసం శ్రీమహావిష్ణువు పూజకు ఉత్కృష్టమైన మాసం.శ్రావణ మాసం లోని మూడువారాలు అత్యంత పుణ్య ప్రదమైనవి. మంగళ,శుక్ర, శనివారాలు ఈ మాసంలో అత్యంత ప్రధానమైనవి ,మహత్తును కలిగినవి.శ్రావణ మాసం లోని మంగళవారాలు శ్రీగౌరీ పూజకు, శుక్రవారాలు శ్రీలక్ష్మీ పూజకు,శని వారాలు శ్రీమహావిష్ణువు పూజకు ముఖ్యమైన దినాలు.వీటికితోడు శ్రావణమాసంలోని శుక్లపక్షంలోగల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ,ఒక్కోరోజు ఒక్కో దేవుని పూజ చేయాలని శాస్త్ర వచనం.పాడ్యమి బ్రహ్మదేవుడు,విదియ శ్రీయఃపతి, తదియ పార్వతీదేవి,చవితి వినాయ కుడు,పంచమి శశి,షష్టి నాగదేవతలు, సప్తమి సూర్యుడు,అష్టమి దుర్గాదేవి, నవమి మాతృదేవతలు,దశమి ధర్మరాజు ,ఏకాదశి మహర్షులు,ద్వాదశి శ్రీమహా విష్ణువు,త్రయోదశి అనంగుడు, చతుర్దశి పరమశివుడు,పూర్ణిమ పితృదేవతలను పూజించాలి.

**మహిళలకు సౌభాగ్యాన్నిచ్చే శ్రావణ మాస వ్రతాలు**

శ్రావణమాసం మహిళలకు అత్యంత ముఖ్యమైనది.మహిళలు పాటించే వ్రతాల్లో అధికం ఈ మాసం లోనే ఉండడంవల్ల వ్రతాలమాసమని, సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని కూడా పేర్కొనబడింది.

**మంగళగౌరీ వ్రతం**

శ్రావణమాసంలో ఆచరించే వ్రతాల్లో ముఖ్యమైనది ఈ వ్రతం.ఈ వ్రతాన్ని కొత్తగాపెళ్ళయిన ముత్తైదువలు చేయాలి.నెలలోని అన్ని మంగళవారాలు దీనిని చేయవలెను.

**వరలక్ష్మీ వ్రతం**

మహిళలకు అత్యంత ముఖ్యమైన శ్రావణమాసంలో ఆచరించే మరో ప్రధానమైన వ్రతం శ్రీ వరలక్ష్మీ వ్రతం. దీనిని పూర్ణిమ ముందు వచ్చేశుక్రవారం ఆచరింపవలెను.

**"శ్రావణమాసంలో వచ్చే పండగలు"**

**శుక్లచవితి-నాగులచవితి**

మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల లో ఈరోజు నాగులచవితి పండుగను జరుపుకుంటారు. ఉపవాసం ఉండి పుట్ట వద్దకు వెళ్ళిపాలుపోసి పూజిస్తారు.

**శుక్ల ఏకాదశి-పుత్రదా ఏకాదశి**

ఈ ఏకాదశికే లలితా ఏకాదశి అని కూడా పేరు.పుత్ర సంతానం కావాలను కునేవారు ఈనాడు ఏకాదశీ వ్రతాన్ని ఆచరించడం మంచిది.

**శ్రావణ పూర్ణిమ - రాఖీపూర్ణిమ**

సోదరుడి సుఖసంతోషాలు కోరుతూ అక్కాచెల్లెళ్ళు సోదరుడి చేతికి రాఖీ కడతారు నుదుట బొట్టు పెట్టి. అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరి ఆశీర్వాదం తీసుకుని కానుకలివ్వడం ఆనవాయితీ. అంతేగాక ఈ దినం పాత యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం.

**పూర్ణిమ - హయగ్రీవ జయంతి**

వేదాలను రక్షించేందుకు శ్రీమహావిష్ణువు హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణ కథనం.హయగ్రీవ జయంతి ఐన ఈ రోజు హయగ్రీవుడిని పూజించి శనగలు,ఉలవలతో గుగ్గిళ్ళు తయారుచేసి నైవేద్యం సమర్పిస్తారు.

**కృష్ణవిదియ- శ్రీ రాఘవేంద్రస్వామి జయంతి**

క్రీ.శ.1671 వ సంవత్సరంలో విరోధికృత్ నామ సంవత్సరం శ్రావణ బహుళ విదియనాడు శ్రీ రాఘవేంద్ర స్వామివారు సజీవంగా సమాధిలో ప్రవేశించారు.

**కృష్ణపక్ష అష్టమి - శ్రీకృష్ణాష్టమి**

శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల్లో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణ పరమాత్మ జన్మించిన దినం. దీనినే కృష్ణాష్టమి లేదా జన్మాష్టమి అని పేర్లు. ఈ రోజు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం కృష్ణుడిని పూజించి నైవేద్యంగా పాలు, పెరుగు , మీగడ, వెన్నలను సమర్పించడం ఆచారం.

**కృష్ణపక్ష ఏకాదశి - కామిక ఏకాదశి**

ఈ దినం ఏకాదశీ వ్రతం, ఉపవాసాలను పాటించడంతో పాటు నవనీతమును దానం చేయడం మంచిది .ఈ ఏకాదశీ వ్రతాన్ని పాటించడం వల్ల మనసులో ఉన్న కోరికలన్నీ నెరవేరు తాయని శాస్త్ర వచనం.

**కృష్ణపక్ష అమావాస్య - పోలాల అమావాస్య**

ఇది వృషభాలను పూజించే పండుగ.కాగా కాలక్రమేములో పోలేరమ్మ అనే గ్రామ దేవతలను ఆరాధించే పర్వదినంగా మార్పు చెందింది.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సిఫార్సుతో
# కల్వర్టుకు రూ.12 లక్షలు మంజూరు

**-హర్షం వ్యక్తం చేసిన కోరుట్ల పేట గ్రామస్తులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 28 :** ఎంతోకాలంగా కల్వర్టు నిర్మాణానికి ఎదురుచూస్తుండగా రూ .12 లక్షలు మంజూరు చేయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. స్వగ్రామమైన కోరుట్ల పేట ప్రారంభంలో ఉన్న కల్వర్టు కిందికి ఉండడంతో కొద్దిపాటి వర్షం వచ్చిన కల్వర్టు పై నుండి నీళ్లు వెళ్తుంటాయి. దీంతో ఎల్లారెడ్డిపేట నుండి గంభీరావుపేట మండలానికి వెళ్లాలంటే రాకపోకలు నిలిచిపోతున్నాయి. గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. స్వగ్రామానికి చెందిన మేడిపల్లి సత్యం చొప్పదండి ఎమ్మెల్యే సిఫార్సుతో కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.ఈ సందర్భంగా రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిపల్లి దేవానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడిపల్లి రవీందర్, అహ్మద్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## నేతన్నల ఖిల్లాకు
# జాతీయస్థాయి విద్యాసంస్థ ఏర్పాటు

**-జులై 29న ప్రారంభం కానున్న పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట,జులై 28 :** సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయి విద్యా ప్రమాణాలు పొందేలా అన్ని పోటీ పరీక్షల్లో రాణించే విద్యాసంస్థ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటయి పుష్కరకాలంగా విజయవంతంగా కొనసాగుతుంది. సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సిరిసిల్లలో అప్పటి కరీంనగర్ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో 2013 సంవత్సరంలో కేంద్రీయ విద్యాలయం కొరకు కృషి చేయగా 2015లో కేవీ మంజూరు అయింది. సిరిసిల్లలోని నేత కార్మికులు ఇతర పరిస్థితుల నేపథ్యంలో పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, విశేష కృషితో కే వీ వచ్చేలా చేశారు దీంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం సిరిసిల్లలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. అలాగే ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒక్కో తరగతిలో 50 సీట్లను కేటాయించింది. దీనికి సంబంధించిన ఉపాధ్యాయులు, సిబ్బంది అవసరమైన ఫర్నిచర్ ను అందించింది. అప్పటి నుంచి కేంద్రీయ విద్యాలయం విజయవంతంగా కొనసాగుతుంది కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి తంగళ్ళపల్లి లో స్థలం కేటాయించింది. అప్పుడు మంజూరు ఇప్పుడు పూర్తి సిరిసిల్లకు కేటాయించిన కేంద్రీయ విద్యాలయం ప్రస్తుతం తంగళ్ళపల్లి పరిధిలో సొంత భవనం నిర్మాణం పూర్తి చేసుకొని 2025 ఏప్రిల్ నుండి అందుబాటులోకి వచ్చింది. అప్పటి కరీంనగర్ ఎంపీ ప్రత్యేక చొరవ విశేష కృషితోనే సిరిసిల్లకు కె.వి మంజూర అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తు చేసుకున్నారు. దాదాపు ఒక బ్యాచ్ విద్యార్థులు బయటికి రానున్నారు.

**జూలై 29న ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యా శాఖ మంత్రి చేతులమీదుగా ప్రారంభం**

పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం సిరిసిల్లను ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ జూలై 29న ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రివర్యులు డాక్టర్ సుకంతా మజుందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, కేంద్ర విద్యాశాఖ సహాయం మంత్రివర్యులు (స్వతంత్ర ఇంచార్జి ) జయంత్ చౌదరి లు హాజరుకానున్నారు.

